# రాధా గోపాలం!

రచన:
శ్రీ ఆడారి వెంకటరమణ. (దీపశిఖ)

[ఇది కథకాదు, యధార్థ గాథ. ఇందులోని గోపాలం మరెవరోకాదు నా మిత్రుడు. పరిస్థితుల ప్రభావంచేత విధి చేతిలో చిక్కి ఒలలో చిక్కుకున్న చేపపిల్లలా తన్నుకొని, గింజుకొని ఆఖరి శ్వాస పీలుస్తూ, అన్నమాటలివి. "నా కథ నీ కో కథలా లేదూ? ప్రయత్నించి నా కథను రాసి ఏ పత్రికలోనో ప్రచురించరాదూ?"—అందుకే ఈ కథ రాస్తున్నాను. ఏ స్వర్గానున్నాడో నాకు తెలియదు. అతనికోసం, అతని మన శ్శాంతికోసం ఈ కథ. అందుకే ఈ కథ అతనికే అంకితం. —దీపశిఖ]

చీకటిని చీల్చుకుంటూ, పట్టాలపై వెలుగును చిమ్ముకుంటూ, రైలుక్రింద తలపెట్టి ఆత్మహత్య చేసుకొనే వారికి వస్తున్నానుండండంటూ, ఆ స్టేషన్‌లో దిగేవారుంటే, దిగిపొండంటూ కూసి ఆగింది రైలు. ఆ స్టేషన్‌లో దిగింది ముగ్గురే. అందులో ఇద్దరిది ఆ ఊరులాగే ఉంది. ఏదో మాట్లాడుకుంటూ నడచిపోయారు. మిగిలింది గోపాలం. రైలు కదిలిపోయింది. కదిలిపోతూ, కదిలిపోతూ 'నువ్వూ పోరా గోపాలం' అంటూ మరీ కూసి కనిగాపోయింది. గోపాలం వినుక్కున్నాడు. తనకు తోడు ఎవరూలేరు. తనది ఈవూరు కాదు. ప్రక్కనున్న పల్లె, రోడ్డయినాలేదు. పంటచేలు గట్లమ్మట నడవాలి. తలచుకొనేసరికి చిన్న భయంకూడా కలిగింది. నిట్టూరుస్తూ స్టేషన్‌లోని ట్యూబ్ లైట్ వెలుగులోనికి వచ్చాడు. టైమ్ కోసం వాచ్ వంక చూశాడు. అర్ధరాత్రి రెండున్నర.

గోపాలంకు పాతికేళ్ళుంటాయి. మనిషి పుష్టిగానే కనిపిస్తాడు. బి. ఇ. డి. పరీక్షలు వ్రాసి ఇంటికి వస్తు

---

మూడువందలు. ఇప్పుడు తక్కువయినా ముందు ముందు పైకి వచ్చే అవకాశం ఉంది, నీసహాయం జన్మలో మరువలేను, అందుకే వందరూపాయలు డ్రాఫ్ట్ పంపుతున్నాను తీసుకోవలెను, ఆలస్యం అయినందుకు క్షమించ గోరాను, మీ అమ్మా, నాన్నగారికి నా నమస్కారములు, వెంటనే జవాబు వ్రాయవలెను.

ఇట్లు

నీ ప్రియమిత్రుడు,

వేణుగోపాల్.

కవరులో చూశాడు, వందరూపాయల డ్రాఫ్టువుంది వెంటనే ఈ నెల్లో ఆకస్మిక ధనలాభం ఉంటుందని జ్యోతిష్కుని మాటలు గుర్తొచ్చాయి, చేతిలో వంద రూపాయిల డ్రాఫ్టు ఉంది, ఇదేనా 'ఆకస్మిక ధనలాభం' అనుకున్నాడు తెల్లబోయి రెండు లక్షలు పోయాయన్న నిరాశతో పూర్ ఫెలో జోగారావ్.

న్నాడు. నిజానికి గోపాలం అనుకున్న టైముకి బయలుదేరితే ఇంత రాత్రయేదికాదు, మిత్రుడి ప్రోద్బలంచేత చివరిసారిగా విడిపోవడంచేతనయితేనేమి మ్యేటనీచూసే వరకూ విడిచిపెట్టాడుకాదు. మ్యేటనీ చూసి బయలుదేరి వచ్చేసరికి ఈ టైము అయింది.

స్టేషన్‌లో ఇద్దరు ముగ్గురు తప్ప మనుషు లెవరూలేరు. వాళ్ళుకూడా నిద్రాదేవి ఒడిలో హాయిగా పడుకొనియున్నారు. గోపాలంను ఆ స్టేషన్‌లో ఎవరూ టిక్కట్ కూడా అడగలేదు. స్టేషన్ పైకి వచ్చాడు. ఎలక్ట్రిక్ వైర్ మీది గుడ్లగూబ గొంతు చించుకొంటోంది. ఎక్కడో దూరంగా నక్కల అరుపులు. వేళాపాళాలేని ఈ రైళ్ళల్లే కోళ్ళఅరుపు. నడుస్తున్నాడు గోపాలం. రైల్వేస్టేషన్ ప్రక్క చిన్న కాఫీ హోటళ్ళలో పిండి రుబ్బుతున్నారు అప్పుడే. ఇవన్నిటిని దాటి తన ఊరెళ్ళే జంక్షన్‌లో నుంచున్నాడు కాసేపు, ఎవరయినా తోడువస్తారేమో నని. రిక్షావాళ్ళు తమ తమ రిక్షాలపై వెల్లకిలా పడుకొని ఆదమరచి నిద్రపోతున్నారు. రిక్షాలో పోదామంటే తను వెళ్ళే ఊర్లోకి రిక్షా వెళ్ళేపాటయినా రోడ్డులేదు. ఖర్మ అనుకుంటూ బయలుదేరాడు ఆ గట్లమ్మట. అట్టే చీకటి లేదు. చంద్రుడు పడమటి కొండపై ఎర్రగా వెలుగుతున్నాడు. దారి కనబడేపాటి వెలుగును ప్రసాదిస్తున్నాడు చంద్రుడు. మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు చంద్రుడికి.

కీచురాళ్ళ ధ్వని, కప్పలు వర్షం కోసమో, వర్షం పడిందనో 'బెక బెక' లాడుతున్నాయి. చల్లని గాలి, ప్రక్కనే చిన్న కాలువ తనతోపాటే వస్తోంది. చంద్రుని నీడ నీళ్ళలోపడి బంగారం ముద్దలా మెరిసిపోతున్నాడు, చల్లగాలికి, ఆ వెన్నెల వర్షంలో గోపాలం హృదయంలో చిన్న చలి ఒణుకు పుట్టింది. సరదాగా మిత్రులవలన అలవాటయిన సిగరెట్ వేడికోసం ఇప్పుడు అవసరంఅయింది సిగరెట్ ముట్టించి, తృప్తిగా గుండెలనిండా పొగ పీ

వదిలాడు గోపాలం. మస్తిష్కంలో గతస్మృతులు మెదిలాయి. కాలం సంవత్సరం వెనక్కు తిరిగింది.

* * *

అప్పుడు గోపాలం బి. యస్. సి. పరీక్షలు వ్రాసి ఊళ్లో ఖాళీగా ఉండేవాడు, ఉన్నట్టుండి ఒకరోజు మెరుపు తీగ కాదు, కాదు వలపు తీగలుంటే కుందనపు బొమ్మలాంటి అమ్మాయి గోపాలం యింటికి ప్రత్యక్షమయింది. అమ్మా వాళ్ళతో మాట్లాడంబట్టి ఆ అమ్మాయి పేరు రాధ అనీ, వాళ్ళ అక్క పెళ్ళికి రమ్మనడానికి తన ఇంటికి వచ్చారనీ ఇట్టే గ్రహించాడు గోపాలం. వాళ్ళు వెళ్లిపోయింతరువాత అమ్మా నాన్న సంభాషణలసారాంశంబట్టి తెల్సిందేమిటంటే, ఆ అమ్మాయి ఇంతవరకూ విశాఖపట్నంలో ఉన్న ఉద్యోగం చేస్తున్న అన్నయ్య దగ్గర చదువుకుందనీ ఏదో పరీక్షలు వ్రాసి సొంత వూరు వచ్చిందనీ. అయితే రాధ ఇక్కడే ఉంటుందన్నమాట, ఈవూహ వచ్చేసరికి తను పాస్ అయినంత ఆనందం కలిగింది గోపాలంకు.

ఒకరోజు ఎందుకో ఇంట్లో ఎవరూ లేనిసమయాన పొలంలో పనిచేస్తున్న నాన్నకు భోజనం పట్టుకెళ్ళింది అమ్మ. ఇంట్లో ఒక్కడేఉన్నాడు. 'ఏమండీ! మీఅమ్మగారున్నారా?' కోకిల కంఠంతో మధురంగా అడిగింది గోపాలంను, అమ్మ ఇంట్లో లేదని చెప్తే, వెనుదిరిగిపోతుందేమో అనుకోకుండా వచ్చిన అవకాశాన్ని జారవిడచుకోవడం బుద్ధిహీనుని లక్షణం, 'అన్నట్టు మీ పేరు రాధ కదండీ' సంభాషణలోనికిదింపుతూ అన్నాడు గోపాలం 'మీ కెలా తెల్సండీ!' 'ఎలా తెల్సంటా రేమిటండీ! మిమ్మల్ని చూసిన ఎవడయినా మిమ్మల్ని అడక్కుండానే మీ పేరు చెప్పేయగలడు. 'అహాఁ...అలా అయితే మళ్ళీ నన్నెందుకు అడగడం పేరు' అంది రాధ.

'పేరు తెల్సుకోవాలనికాదు మిమ్మల్ని అడిగింది. మీతో మాట్లాడ........'

ఇలా మొదలయిన వాళ్ళ సంభాషణ అతికొద్దిరోజుల్లోనే______

'రాధా నీవు లేకుండా నేను బ్రతకలేను'

'అవును గోపాలం నేనూ అంతే. జీవితంలో నేను పెళ్ళంటూ చేసుకుంటే అది నిన్నే' గోపాలం ముఖంకేసి రెప్పవాల్చకుండా రాధ అన్న మాటలవి.

'రాధా! ఈ విషయాన్ని మానాన్నతో చెప్పి పెళ్ళి ఏర్పాట్లు చేయిస్తాను' ఈ మాట లనుకున్నరోజు ఉగాది, అది సంవత్సరానికే మొదటిరోజు. కాని ఆరోజు వీళ్ళ జీవితానికే మొదటిరోజు యిది.

విచ్చిన మల్లెలా తెల్లచీరలో రాధ. కొప్పునిండా విరిసిన సంపంగిపూలతో ఆ రాత్రివూట చుట్టుప్రక్కల ఎవరూలేని సమయాన, పల్లెమాటుమణిగిన వేళ, ఎక్కడో దూరంగా కోయిల మత్తెక్కిన కంఠంతో మధురంగా కూస్తున్న సమయాన గోపాలం కౌగిలిలో వాలిపోయింది. వీళ్ళిద్దరూ చంద్రుని కౌగిలిలో తేలిపోయారు. నెలరేడు మబ్బుముక్కను జేబురుమాలుగా ముఖానికి అడ్డుపెట్టుకున్నాడు. అప్పుడే విచ్చినపువ్వుం మీదినుండి తుమ్మెద లేచింది.

ఆ తరువాత గోపాలం తప్పనిసరిగా బి. ఇ. డి. ట్రైనింగుకని విజయనగరం వెళ్ళాల్సివచ్చింది. విజయనగరంనుండి రెండు మూడుసార్లు ఇంటికి వెళ్ళినా రాధ కనబడలేదు. అమ్మా నాన్నల నడిగితే ఒకసారి వాళ్ళ అన్నయ్య దగ్గరకనీ, రెండోసారి ఎవరి పెళ్లికో వెళ్ళిందనీ చెప్పారు.

* * *

ప్రక్కనేఉన్న చెఱకుతోటలోనుండి వచ్చిన నక్క కూతకి త్రుళ్ళిపడి ఊహాప్రపంచంనుండి ఊడిపడ్డాడు గోపాలం, ఊరు దగ్గరపడింది. అదిగో ఆ కనిపించే కొండ ప్రక్కనే.

రాధ ఆదమరచి నిద్రపోతూ కలలు కంటూవుంటుంది ఈపాటికి, ఆకలలో బహుశా నేనుకూడ ఉండివుంటాను కాలవ అక్కడితో మలుపు తిరిగిన కారణంగా అవతలికి గెంతాడు గోపాలం. చుట్టూ ఓసారి పరికించి చూశాడు ప్రకృతంతా కళ్ళు మూసుకొని అప్పుడే పుట్టిన బిడ్డలా భూమాతను కావలించుకు పడుకుంది. దూరంగా రైలు కూత.

రాధ ప్రక్క మాధవుడిగా తను తప్ప మరొకడ్ని తలచుకున్నప్పుడల్లా సహించలేకపోయేవాడు. రాధా తనూ, తన కిష్టమయిన పటం ముప్పిరిగొలుపు నెమలి పింఛం ధరించి మురళిని సుకుమారపు పెదవుల కానించి, గోపాలుడు చెట్టుకొమ్మపైకూర్చొని గానం ఆలాపిస్తుంటే రాధ, మురళిగానం వింటూ అతని మూర్తినికంటూ, తన్మయత్వంతో అర్ధనిమీలిత నేత్రాలతో పయ్యెదపై నుండి జారిన పయిటనయినా కనుకోకుండా ఆనిలుచున్న తీరు, ప్రక్కన సెలయేటి నీరు, ఆ గోపాలుడిని నేనే అయితే__ఆ రాధ నా ఆరాధ్య దేవతే అయితే__ ఎంత అదృష్టవంతుడ్ని, నాక్కావలసింది ఏముంది, ఇంతకంటే నేను కోరుకొనే దేమిటి? అనుకుంటున్నాడు గోపాలం.

తన ఊహకి ఇంకా పూర్తిగా కాళ్ళు రాకముందే.

తను ఊహించేది ఇంకా ఎంతో ఉన్నా సరే. దూరంగా అంటే అంత దూరంగా కాకుండా ఓ తెల్లని ఆకారం ఆ చల్లని వెన్నెల్లో అంతా భ్రమ కాకపోతే ఇంత అర్ధ రాత్రిపూట ఒక్కరే ఎవరొస్తారు. అదేం కాదు రాత్రి అందు మనం ఏమయినా భయంతో ఎటుచూసినా ఏదో ఒక ఆకారంలాగా కనిపిస్తుంది. ఇంకా ఈ మాటలు తల లోనే ఉన్నాయి అంతలో ఆ ఆకారం సమీపిస్తోంది. అరె ఆడమనిషిలా ఉందే...దగ్గరయింది...ఆశ్చర్యం... రాధ. ఆదమరచి నిద్రపోతూ ఉంటుందనుకున్న రాధ ఇట్లా ఈ అర్ధ రాత్రి తనకోసం............

'రాధా! రాధా! ఇంత అర్ధరాత్రి భయం లేకుండా నాకోసమేనా వస్తున్నావు. నేను రాసినవుత్తరం అందిందా? ఊర్లో అందరూ క్షేమమేనా? నేను రాసినవుత్తరం అందే వుంటుంది. అందుకే నే నొస్తున్నానని తెలిసి ఎవ్వరూ రాకపోయినాసరే నువ్వొకర్తివే బయలుదేరావు ఇంట్లో ఎవరికీ తెలియకుండా వస్తున్నావా? తెలుసుంటే నిన్నొక్కర్తినే ఎలా పంపుతారు? ఉత్సాహంతో, ఆదుర్దాగా, ఆత్రంగా ఆతురతగా, గాబరాగా, గబగబ రాధను మాట్లాడనీయకుండా ఎన్నో ప్రశ్నలు సమాధానాలు ఊహించి చెప్పేసుకుంటున్నాడు గోపాలం.

'గోపీ! ఏమిటి నీ ఆదుర్దా. చెప్పింది వింటావా?' క్రొత్తగా సంబోధన చూసి ఆశ్చర్యపడి అనవసరం అనిపించి దాన్నిగురించి మాట్లాడ్డం మానేసి 'చెప్పు రాధా! చంపక'

'గోపాలం! నువ్వారోజు విజయనగరం పోయిందగ్గర నుండీ కనిపించకపోయేసరికి ఎంత గాబరాపడిపోయానో ఆ భగవంతుడికి తెలియాలి. నువ్వు మళ్ళీ కనిపిస్తావో కనిపించవో అని కుమిలిపోయాను. ఇప్పటికయినా వచ్చావు నాకాక్షలనింది ఇంతకంటె మరేం లేదు. మొన్న వెళ్ళిన ప్రెసిడెంటు ఎలక్షన్లో, మీ నాన్నకు పోటీగా మానాన్న నుంచొన్నాడని, మీనాన్న మాతోనూ, మావాళ్ళతోను విరోధం పెంచుకున్నాడు. ఏమయినా మన పెళ్లికి మీ నాన్నగారు ఒప్పుకుంటారన్న నమ్మకం నాకులేదు. అన్నట్టు నువ్వొస్తున్నట్టు ఉత్తరం రాసావా? చూశావా ఆ వుత్తరాన్ని నా కందియలేదు. ఓపిగ్గా అన్నిటికీ సమాధానంగా చెప్పింది రాధ గోపాలంతో.

'రాధా! మరి ఉత్తరం అందకపోతే నేను వస్తున్నానని నీ కెలా తెల్సింది.

'ఆమాత్రం తెల్సుకోలేనా? దానికేంగాని రా! నడుస్తూ మాట్లాడుకుందాం. అఁ గోపీ! మనం ఈ రోజే అంటే ఇప్పుడే ఊళ్ళోని మీనాన్నకు మానాన్నకు తెలీకుండా పెళ్ళి చేసేసుకుందాం. పెళ్ళయిం తరువాత ఎంత మంది వచ్చినా మనల్ని ఏమీ చెయ్యలేరు. ఏమంటావ్? పెళ్ళి ఏర్పాట్లన్నీ చేసే వస్తున్నాను. నామీద నీకు రవ మాత్రం ప్రేమ ఉన్నా నువ్వు ఇప్పుడు చెప్పే మాటల్లో వ్యక్తం అవుతుంది ఏమంటవ్?' చిన్నపిల్లలా భయపడుతూ. 'చెప్పు గోపాలం మాట్లాడవేం' అంది రాధ.

'రాధా! ఒక్క మాట చెప్తాను వింటావా? నిన్ను నేను ఏది ఏమయినా పెళ్ళిచేసుకుంటాను. మానాన్నను ఒప్పించే బాధ్యత నాది. ఇప్పుడు ఎవరికీ తెలీకుండా ఎందుకు చాటుగా పెళ్ళి, మనకోసం అంటావా? నీకూ నాకూ నా దృష్టిలో ఎప్పుడో పెళ్ళయిపోయింది' అన్నాడు గోపాలం.

'నీ దృష్టిలోకాదు గోపాలం మన పెళ్ళి జరగాల్సింది పెద్దల దృష్టిలో కావాలి, తెల్లారితే ఊళ్ళోని జనం కడుపులో పెరిగే బిడ్డకు తండ్రి ఎవరని ప్రశ్నిస్తుంటే, ఆ యమయాతన నీకు తెలీదు గోపాలం! నీకు తెలీదు!' కళ్ళనీళ్ళతో ముఖం దించుకొంది రాధ.

'రాధా! నీవు కట్టి మనిషివి కావా? ఇంత చల్లనివార్త చెప్తూకూడా ఎందుకు కంట నీరు పెడతావ్ రాధా!' కళ్ళ నీళ్ళు తుడుస్తూ, 'నన్నిప్పు డేంచెయ్యమంటావ్ చెప్పు చేస్తాను నీ కోసం' అభయహస్తం చాచాడు గోపాలం.

'నాకోసం నువ్వు ఏమీ చెయ్యొద్దు గోపాం. ఈరాత్రి పెద్దల సమక్షంలో పెళ్ళి చేసుకో చాలు. అంతకంటే నాకు కావాల్సింది నేను కోరుకొనేది మరేదీ లేదు గోపాలం' అంది రాధ.

'అలాగే రాధా! నీ మాటను నే నెందుకు త్రోసెయ్యాలి అలాగేచేద్దాం. పద ఊళ్ళోకి పెళ్లి ఏర్పాట్లుఅవీ చేసానని చెప్తున్నావ్ ఎక్కడ?'

'రామకోవెలలో పూజారివాళ్ళు మనకోసం ఈపాటికి ఎదురుచూస్తూ ఉంటారుకూడా పద గోపాలం పద'

ఇద్దరు ఒకరి నడుముపై ఒకరు చెయ్యివేసుకొని రామకోవెల చేరుకున్నారు.

గోపాలుకు అంతా అయోమయంగా ఉంది. ఎక్కడ చూసినా మంగళ వాయిద్యాలు కర్ణపేయంగా వినబడుతున్నాయ్, అలంకారాలతో ఆ గుడి అంతా ఇంద్ర భవనంలా వుంది.

గుడిలో తల నెరిసిన పెద్దలు చాపలు వేసుకొనికూర్చున్నారు. టైము మించిపోయిందంటూ పూజారి దండలు మార్పించి, మంగళసూత్రధారణ చేయించి పీటలపై కూర్చుండబెట్టి తతంగం పూర్తిచేశాడు, తతంగం పూర్త

యేసరికి తెల్లవారు అయిదుగంట లయింది. రాధను ప్రక్కన చూస్తుంటే, మహాఆనందంగా ఉంది గోపాలంకు.

ఇద్దరూ కలిసి గోపాలం ఇంటిముందు ఆగారు. ఆ వాడు తెలతెలవారే ఆ లేత వెలుగులో కోళ్ళు కంఠా లెత్తి కసితీరా అరుస్తున్నాయి.

'రాధా! నువ్విక్కడే ఉండు. ఈ విషయం చెప్పి వస్తాను' అంటూ గోపాలం ఇంట్లోకి వెళ్ళాడు. అప్పుడే తండ్రి పొలం వెళ్ళేముందు చుట్టలు చుట్టుకుంటున్నాడు, పెళ్ళికొడుకు వేషంలోయున్న తనయుణ్ణిచూసి ఆశ్చర్య పోయాడు తండ్రి.

'నాన్నా! ఇప్పుడే బండి దిగి వస్తున్నాను, నేను... నేను...చి...చిన్న పని మీకు తెలీకుండా చేసాను క్షమించండి. మీకు చెప్తే ఒప్పుకోరని తెలిసి ఈపని చేశాను. మీరు ఒప్పుకోకపోయినా, ఇంట్లోంచిపోయి ఏ ఉద్యోగమోచేసి ఆమాత్రం పెళ్ళాన్ని పోషించుకోలేని దద్దమ్మనుకాను' గాబరాగా తడబడుతూ చెప్పుకుపోతున్నాడు గోపాలం.

'ఇంతకీ నువ్వు చేసిన పనేమిట్రా' అన్నాడు తండ్రి,

'మరేం లేదు నాన్నా! రాధ నీకు తెలుసుకదా. రాధను నేను ఈ రాత్రి గుళ్ళో పెళ్ళి చేసుకున్నాను' అన్నాడు బెరుగ్గా బెగురుతూ గోపాలం.

'ఏమిట్రా నీకేమయినా మతిపోయిందేమిట్రా'

'లేదు నాన్నా! నిజంగా రాధను పెళ్ళిచేసుకున్నాను.

దాన్ని నువ్వు పెళ్లి చేసుకోవడ మేమిట్రా పిచ్చి సన్నాసీ! అది చచ్చి ఆర్నెల్లయింది. అదంటే నీ కిష్టం కదా అని ఆ చావు కబురు నీకు చెప్తే, చదువు పాడవుతుందని నేను నీకు తెలీకుండా జాగ్రత్త పడ్డాను, ఇంతకీ అది ఎందుకు చచ్చిందంటే, దాని కెలా వచ్చిందో కడుపొచ్చింది, వూళ్ళోవాళ్ళ సూటిపోటి మాటలకు అభిమానం దెబ్బతిని కాబోలు నూతిలో పడి చచ్చింది' తీరిగ్గా చెపుతున్నాడు తండ్రి.

తండ్రి చెప్పేమాటలు ఇక వినపడ్డంలేదు, 'మరయితే పైనున్న రాధ!' గొణుక్కుంటూ ఇసురుగా పైకి వచ్చి చూశాడు, స్థాణువైపోయాడు, అక్కడ రాధ లేదు, కాని పూలదండ, మంగళసూత్రం భూమ్మీద పడున్నాయి.

అయితే మరి రాత్రి వచ్చిన (పెళ్ళికి) పెద్ద మనుషులందరూ చచ్చిపోయిన వారేనన్నమాట. గుండెల్లో వణుకు. తల తిరిగిపోతోంది. 'రాధా' అంటూ గావుకేక వేసి నేల కూలిపోయాడు గోపాలం,

గోపాలం అదే వులుపుతో ఆర్నెల్లు కలవరిస్తూ అలాగే కన్నుమూసాడు,

చనిపోయినవాడికి నేను ఏమీ సాయం చేయలేకపోయాను, కాని అతడు చనిపోయినా కథకు హీరో అయ్యాడు.

[ప్రేమతో గోపాలం అక్కకు—రచయిత]



"ప్రేమలు – పెళ్ళిళ్ళు" చిత్రంలో

శారద